RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి : 2 - సంచిక : 156- పేజీలు : 4 - వెల : రూ : 3 - శనివారం 27 డిసెంబర్ 2024


# మన్మోహన్ సింగ్‌కు మోదీ నివాళులు



డిల్లీ - వాస్తవ తెలంగాణ :మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పార్థివదేహానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఉదయం మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న ప్రధాని ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భార్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మోదీతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధానికి నివాళులర్పించారు.

## హై లైట్స్


### మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన



### సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక

డిల్లీ - వాస్తవ తెలంగాణ : మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు ఇప్పటికే రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు నివాళులర్పించిన విషయం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకులు మాజీ ప్రధానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే , సోనియా గాంధీ ( రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా ఇవాళ ఉదయం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

### గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు లైన్‌క్లియర్..




హైదరాబాద్, వాస్తవ తెలంగాణ డిసెంబర్ 27: తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రూప్ 1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం చేపట్టిన పరీక్షల నిర్వహణలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. రిజర్వేషన్ల అంశం తేలేవరకు మెయిన్స్ పరీక్షల ఫలితాలు ప్రకటించవద్దని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీఎస్‌పీఎస్సీ)ను ఆదేశించాలన్న విజ్ఞప్తిని సైతం ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇస్తే పిటిషన్ల దాఖలు ఆలస్యం కావడాన్ని తప్పుబట్టింది. ఇందుకు సంబంధించిన జీవో 29 అప్‌లోడ్ కాలేదన్న కారణాన్ని తోసిపుచ్చింది. ప్రిలిమ్స్ ఫలితాల వెల్లడి తర్వాత జీవోను సవాల్ చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో రిజర్వేషన్లను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ జి రాధారాణితో కూడిన ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది.టీజీపీఎస్సీ గ్రూప్ 1 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022లో జీవో 55 జారీ చేసింది. ఆ తర్వాత పరీక్ష జరిగినా.. వరుస పేపర్ లీకేజీ కారణంగా ప్రిలిమ్స్ పరీక్ష 2 సార్లు రద్దైంది. ఆ తర్వాత కొత్తగా ఏర్పడిన రేవంత్ ప్రభుత్వం పోస్టుల సంఖ్య పెంచుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోసారి నోటిఫికేషన్ ఇస్తూ జీవో 29 జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం టీజీఎస్‌పీఎస్సీ అన్నింటా రిజర్వేషన్లు అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ నల్లగొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన పోగుల రాంబాబు సహా పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం ఏడు పిటిషన్లను హైకోర్టులో దాఖలయ్యాయి. గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరు పక్షాల వాదనలు విన్నారు.ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మెయిన్స్‌కు ఎంపిక చేసిన 1:50లో కూడా సమాంతర రిజర్వేషన్లు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలి. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయడం లేదు. 1:50 మేరకు రిజర్వేషన్లు పాటిస్తూ అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా, అంతకు మించి మెయిన్స్‌కు ఎంపిక చేశారు. రీ నోటిఫికేషన్ ఇస్తూ జారీ చేసిన జీవో 29 కూడా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అంశం తేలేదాకా మెయిన్స్ ఫలితాలు వెల్లడించకుండా టీజీఎస్‌పీఎస్సీని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే రెండుసార్లు ప్రిలిమ్స్ పరీక్షలు

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



## పోచారం మల్లన్న జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు మండలం పోచారం గ్రామ పరిధిలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 6, 7 తేదీలలో జాతర సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని నిర్ణయం జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పోచారం మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపిటిసి బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# దేశానికి దశదిశ చూపిన ప్రధాని..



డిల్లీ - వాస్తవ తెలంగాణ :మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానిగా పని చేసినప్పుడు ఆయనను మౌనమునిగా ప్రతిపక్షాలు విమర్శించేవి. మౌనంగా ఉంటూనే పదేళ్లపాటు దేశాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుంది. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియల వేళ బీఆర్ఎస్ కీలక నిర్ణయం..

## కేసీఆర్ ఆదేశాలు..!




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రేపు (డిసెంబర్ 28న) ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించబోయే మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరై ఘన నివాళి అర్పించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు.. గులాబీ బాస్ కేసీఆర్ ఆదేశాలిచ్చారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీల బృందం మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరుకానుంది. ఈ సందర్భంగా.. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ఉన్న అనుబంధం, ఆయన అందించిన సహకారం, సేవలను కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ కొనియాడారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉన్నదని కేసీఆర్ వివరించారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన తనకు వారితో వ్యక్తిగత అనుబంధముందని ఆనాటి జ్ఞాపకాలను కేసీఆర్ గుర్తు చేస్తున్నారు. మన్మోహన్ సింగ్ స్థిత ప్రజ్ఞత కలిగిన దార్శనికులని చెప్పుకొచ్చారు.తెలంగాణ ఉద్యమ సమయం నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ కోసం పోరాడుతున్న తనకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ ఆయన అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో తనకు ఆయన అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనని తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు

## ౧-15సంవత్సరాలు కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకున్న నిరాడంబర ప్రధాని మన్మోహన్ సింగ్

## - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ -ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి










**ఉప్పల్, డిసెంబర్ 27(వాస్తవ తెలంగాణ ):**భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూయూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు. తాను జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని, దేశానికి 15 సంవత్సరాలు ప్రధాని, ఆర్థిక శాఖ మంత్రి గా ఉన్న కాలంలో కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకున్నారని వారు గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం మరియు ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం యొక్క దేశ వారసత్వ మార్గాన్ని చూపారన్నారు. సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంతో ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట టెక్నోక్రాట్గా ఆ తర్వాత భారత ప్రధానిగా ఆయన పదవీకాలం గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. నిశ్శబ్దమైన కానీ సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న సూత్రప్రాయ వ్యక్తి అన్నారు. నాయకుడిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ నిర్ణయాలు భారతీయ సమాజంలోని ప్రతి అంశంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని స్పష్టం చేశారు. రాజకీయ మిత్రులు, ప్రత్యర్థులు, ప్రపంచ నాయకుల నుండి అతను సంపాదించిన విశ్వాసం, గౌరవం అతని లోతైన ప్రభావానికి నిదర్శనమని,రాజనీతిజ్ఞుడు, పండితుడు, నాయకుడు, దూరదృష్టి గలవాడు – భారతదేశం గర్వించదగ్గ గొప్ప నేత మృతి భారతదేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. రఫిక్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ జలీల్ పాషా, సుర్వి మురళి గౌడ్, గరిక సుధాకర్ లతోపాటు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం షష్టిమ వార్షికోత్సవం,

## పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి -కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 27( వాస్తవ తెలంగాణ ):**కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లో గల శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం షష్టిమ వార్షికోత్సవం, పడి పూజా కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ పరిసరాల్లో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బై రీ న వీన్ గౌడ్, సీనియర్ నాయకులు మనెమ్మ , సతీష్ రెడ్డి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానికి ఘన నివాళులు.



సంగారెడ్డి సుదినం న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా సంగారెడ్డి జిల్లా కోర్టులో శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసినటువంటి సేవలు పేద ప్రజలకు గాని మన భారత ప్రధానిగా ఉన్నప్పుడు ఆయన సేవలను స్మరించుకుంటూ అందరూ నివాళులు అర్పించాలని ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ వంటి వ్యక్తి కోల్పోవడం అందరికీ ఆశ్చర్యకరమని వారు తెలిపారు ఆయన చేసినటువంటి సేవలు ప్రధాని అని కాకుండా ఆర్బిఐ అధ్యక్షుడిగా కూడా చేసి పేరు సంపాదించుకొని ఆర్థిక మంత్రిగా చేసి మంచి పేరు సంపాదించుకొని భారతదేశంలోని అతి మంచి ప్రధానమంత్రిగా పేరుపొందినటువంటి మన్మోహన్ సింగ్ ఉతికి సంతాపంగా జిల్లా కోర్టులో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంబరీష్, సహ కార్యదర్శి రమేష్, ఇతర కా

# ఏ ఐ టి యు సి అధ్వర్యంలో. సదాశివపేట మండల ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆటో యూనియన్ఏ ఐ టి యుసి ఆధ్వరంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షులుగా .వడ్ల శేఖర్ ఉపాధ్యక్షులుగా పట్ల ప్రభు కార్యదర్శిగా ఎండి ఇస్మాయిల్ సహ కార్యదర్శులుగా శేఖర్ గౌడ్ బ్రహ్మం కోశాధికారిగా వీరన్నలు ఎన్నికయ్యారు వీరందరిని సదాశివపేట ఏ ఐ టీ యుసి మండల అధ్యక్ష కార్యదర్శులు చిల్లపల్లి శంకరప్ప ముంగి రమేష్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా శంకరప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆటో కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదు ఈ ఎస్ ఐ పి ఎఫ్ కావాలని అనేకసార్లు డిమాండ్ పెట్టినప్పటికీ ఏ ప్రభుత్వం కూడా రెడీ ఆదుకోవడానికి ప్రయత్నించలేదు అందుకే ఎర్రజెండా నాయకత్వం ఉన్న ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో వీరి సమస్యలు పరిష్కార కోసం పోరాడుదాం అన్నారు

# హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలను జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి అందజేసిన ఎలక్షన్ సహా ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్






**రామంతపూర్, డిసెంబర్ 27 ( వాస్తవ తెలంగాణ ):**భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ,ఉప్పల్ ఎలక్షన్ ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్ ,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ ,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు లో టిడిపి క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో పాస్టర్లకు బట్టల పంపిణీ




ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్

వాకాడు, వాస్తవ తెలంగాణ : తిరుపతి పార్లమెంట్ టిడిపి క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో నేడు వాకాడు నందు కోట , వాకాడు , చిట్టమూరు మండలాలలోని పలు గ్రామాలలో దేవుని సేవ చేయుచున్న పలు చర్చిల పాస్టర్లకు, వారి సతీమణులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ దాతృత్వంతో అందించిన బట్టలను తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. గూడూరు నియోజకవర్గ వ్యాప్తంగా దేవుని సేవ చేయుచున్న పలువురు పాస్టర్లకు బట్టలు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని క్రిస్టియన్ సెల్ సభ్యులు మరియు బట్టలు అందుకున్న పాస్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ సాంస్కృతిక శాఖ కార్యదర్శి ఈసంశెట్టి నట శేఖర్ , గూడూరు పట్టణ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్ కుమార్ ,వాకాడు తెలుగు యువత నాయకులు హర్ష, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పాస్టర్లు జోసెఫ్, డేవిడ్ అగ్ని, వెంకటరాజు రాజు మరియు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు..

# ఉప్పల్ రింగు రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్





- ద్విచక్ర వాహనాలకు అక్రమంగా అమర్చిన సైలెన్సర్ల తొలగింపు, జరిమానా విధింపు - ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో

**ఉప్పల్, డిసెంబర్ 26(వాస్తవ తెలంగాణ ):**రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ఉప్పల్ రింగ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ ఓ ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో అక్రమంగా అమర్చిన సైలెన్సర్లతో భారీ ఎత్తున శబ్ద కాలుష్యానికి పాల్పడడమే కాకుండా ఇతర వాహనదారులను తీవ్ర అసౌకార్యానికి గురి చేస్తున్న బైకర్లపై చర్యలు తీసుకున్నారు. అలాంటి 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి సైలెన్సర్లను తొలగించారు. అంతేకాకుండా ఒక్కో బైకర్ పై రూ. 1000 జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా వారిచేతనే బైక్ లకు నూతన సైలెన్సర్లను అమర్చింప జేశారు. నిభందనలు ఉల్లంఘించి రెండోసారి కూడా పట్టుబడితే చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టి చట్ట ప్రకారం కఠిన చర్యలకు పాల్పడుతామని హెచ్చరించారు. అలాగే వాహనదారులు నూతన సంవత్సర వేడుకలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. లేకపోతే చర్యలు తప్పవన్నారు. ఈప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాల నరేష్, భారతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సాయి మల అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం -పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 27( వాస్తవ తెలంగాణ ):** కాప్రా డివిజన్ సాయిరాం నగర్ సాయిబాబా నగర్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హోమం, కలిశాభిషేకము, కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తుని చాటుకున్నారు చుట్టూ పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది తదుపరి 2000 మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి,జాయింట్ కోశాధికారి ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, షేర్ మణెమ్మ, రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్ వివిధ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పెప్టైడ్, న్యూక్లియోటైడ్ లలో అపార అవకాశాలు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ నవీన్ క్లినికల్ డేటా సైన్స్ పై ముజీబుద్దీన్ చర్చాగోష్ఠి





పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: పెప్టైడ్ లు, న్యూక్లియోటైడ్ లలో అపార వాణిజ్య, పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఔషధ పరిశ్రమలో వాటికి ప్రాధాన్యం పెరుగుతోందని డాక్టర్ కె. నవీన్ కుమార్, సీనియర్ టెక్నికల్ సేల్స్ మేనేజర్, రికీ గ్లోబల్ ట్రేడింగ్ జోస్యం చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'వర్తమాన ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలు: పెప్టైడ్స్, బయోసిమిలర్స్' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వచ్చే ఏడాది నాటికి ఆ పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, వృద్ధి రేటు 10 నుంచి 12 శాతం ఉంటుందని ఆ రంగ నిపుణుడు డాక్టర్ నవీన్ అంచనా వేశారు. మనదేశంలో పెప్టైడ్ మార్కెట్ 2024 నుంచి 2030 వరకు వార్షిక వృద్ధి రేటు 13.9 శాతం ఉంటుందన్నారు. అదే విధంగా ప్రపంచ పెప్టైడ్ థెరప్యూటిక్స్ మార్కెట్ విలువ 2033 నాటికి 5.9 శాతం వృద్ధి రేటుతో 76.11 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని జోస్యం చెప్పారు. పెప్టైడ్ చికిత్సా సామర్థ్యాలను వివరిస్తూ, ల్యాబ్-ఉత్పత్తి చేసిన మానవ ఇన్సులిన్, గ్రోత్ హార్మోన్ తో సహా వివిధ వ్యాధుల చికిత్సలో వాటి కీలక పాత్రను డాక్టర్ నవీన్ ప్రముఖంగా ప్రస్తావించారు. 'క్లినికల్ డేటా సైన్స్ భవిష్యత్తు: ఉద్భవిస్తున్న ధోరణులు, అవకాశాలు' అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో క్లినోసోల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.ఎస్.ముజీబుద్దీన్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఔషధ పరిశ్రమలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధన-అభివృద్ధి, క్లినికల్ ట్రయల్స్, ఔషధ అభివృద్ధి, ఫార్మాకోవిజిలెన్స్, తయారీ, నియంత్రణ వంటి పలు రంగాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, ఆయా రంగాలకు తగిన నైపుణ్యాలను అలవరచుకోవాలన్నారు. రెజ్యూమ్ తయారీ, స్మార్ట్ హైరింగ్ పద్ధతులు, నెట్ వర్కింగ్ ప్రాముఖ్యతలను ఆయన వివరించారు. అంతేగాక, ఆధునిక ఇంటర్వ్యూ పద్ధతులు, యజమాని అంచనాలను ప్రస్తావించారు. పోటీ ఉద్యోగ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు ఆచరణాత్మక వ్యూహాలను అందించారు. క్లినికల్ డేటా సైన్స్, డేటా ఆధారిత ఆరోగ్య సంరక్షణ వంటివి వేగంగా వృద్ధి చెందుతున్న రంగాలుగా ముజీబుద్దీన్ పేర్కొన్నారు. విడివిడిగా జరిగిన ఈ కార్యక్రమాల అతిథులిద్దరినీ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శివకుమార్ స్వాగతించి, సత్కరించగా, డాక్టర్ శ్రీకాంత్ గటాడి వందన సమర్పణతో ముగిశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్ కూడా ఇందులో పాల్గొన్నారు.

# పత్తికొండ రెవెన్యూ డివిజనల్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్.



కర్నూలు జిల్లా ఆలూరు డిసెంబర్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవా పూలుమాలతో సత్కరించారు. అనంతరం ఆలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు సాగునీరు గురించి ఆయనతో చర్చించారు. అదేవిధంగా రెవిన్యూ డివిజన్లో నెలకొన్న భూ సమస్యలు ఆలూరు నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించాయి విధంగా తమ కింది స్థాయి అధికారులకు సూచించాలని ఆయన ఆర్డీవోలు కోరారు. స్పందించిన ఆర్డీవో భరత్ నాయక్ తక్షణమే ఆలూరు నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించి రైతులకు సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తహసీల్దారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. అదేవిధంగా రైతులు తమ భూములో 22%గా% జాబితాలో నమోదు కావడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు ఆ సమస్యలను కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాన్ని తెలియజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ రామ్ నాథ్ యాదవ్, దూదేకుల సంఘం అధ్యక్షుడు సాలే సాహెబ్, రవి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మొలగవల్లి లో ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన సర్పంచ్ మోహన్ రాజ్



కర్నూలు జిల్లా ఆలూరు డిసెంబర్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు సర్పంచ్ మోహన్ రాజ్ ఆధ్వర్యంలో సర్వేగంగా పనులు ప్రారంభించి నిర్వహిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కావడంతో రోడ్డు ఆక్రమణదారులు తమ అధీనంలో ఉన్న స్థలమును వదిలి మెయిన్ కాలువ దగ్గర వారి నివాసాలు ఉండడంతో ఆక్రమించిన స్థలాన్ని స్వచ్ఛందంగా వదిలి రోడ్డు విస్తరణ పనులకు గ్రామ ప్రజలు సహకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కుటుంబాల వారు తమ ఇంటి ముందు ఉన్న స్థలాన్ని ఆక్రమించుకుంటూ రోడ్డు ఆక్రమించుకుని కనీసం వాహనాలు రాకపోకలు కూడా ఇబ్బంది కలిగే విధంగా వారు తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడంతో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పూర్వం గ్రామంలో రోడ్డు ఎక్కడ వరకు ఉన్నది అనే విషయాన్ని పరిశీలించి ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ప్రభుత్వ స్థలం వరకు ఉన్న ఆక్రమణలు తొలగించి సిసి రోడ్డు వేయడం జరుగుతుందని రోడ్డుకు మధ్యలో డివైడర్ కూడా ఏర్పాటు చేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని ఆయన తెలియజేశారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంతో మంది సర్పంచులు గ్రామ పరిపాలన చేసిన ఈ విధంగా రోడ్డు విస్తరణ పనులు చేసిన వారు ఎవరు లేకపోయారు అని గ్రామస్తులు అనుకుంటున్నారు. ప్రస్తుత సర్పంచ్ మోహన్ రాజ్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడని ఇలాంటి మంచి పనులు చేసిన వారిని ఎన్నటికీ గ్రామ ప్రజలుమరిచిపోరని ఇలాంటి వ్యక్తిని సర్పంచ్ గా ఉండే విధంగా కోరుకుంటారని గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూహర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో

# మాజీ ప్రధానికి ఘన నివాళ్లు.




వాస్తవ తెలంగాణ దినపత్రిక కొంపల్లి డిసెంబరు-28). మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్. మాజీ వార్డు సభ్యులు. సీనియర్ నాయకులు జమ్మి దేవేందర్ పార్టీ నాయకులతో కలిసి డా॥ఎ. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పులమాల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. మన్మోహన్ సింగ్ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మి దేవేందర్ తో పాటు రేణుక-అశోక్ రెడ్డి. మాధవి. గోపాల్ రెడ్డి. షేక్ ఖదీర్. అంజి ముదిరాజ్. షేక్ ఇబ్రాహీం. పూర్ణచంద్రరావు. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు



సదాశివపేటవాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పరిధిలో గల వెల్టూర్ గ్రామంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం దేశం ఆర్థికంగా క్లిష్ట సమయాల్లో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కారాలను అమలు చేయడంలో ఆర్థిక రంగ నిప్పుడ్డుగా తన విద్యాను ప్రారంభించారని కొనియాడారు భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హాయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చరిత్రగా సందర్భం అత్యంత సౌముడుగా జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థితి ప్రజ్ఞత కలిగిన నేతగా భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేయడం జరిగింది. ప్రధానిగా తెలంగాణ ఏర్పాటు సందర్భంగా వారందరినీ మద్దతును చేసిన కృషిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని అన్నారు మన్మోహన్ సింగ్ మరణం భారతదేశంలో తీరని లోటు అని అన్నారు శోక తప్పులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి గొల్ల యాదవ్ బాలయ్య దుర్గేష్ రవికుమార్ బాలరాజు రాజకీయం క్రాంతి కుమార్ మురారి అఖిల్ యాదవ్ ఆంజనేయులు నరేష్ బాలయ్య నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణం

## - 30న వామపక్షాల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


## అమిత్ షా బేషరతుగా రాజీనామా చేయాలి



గూడూరు ,వాస్తవ తెలంగాణ :డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి దేశ హెూమ్ మినిస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని సీపీఐ గూడూరు పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. దేశ హెూమ్ మినిస్టర్ అమిత్ షా ఇటీవల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 30వ తేదీన సుమారు 10 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి దళితులు , అభ్యుదయవాదులు, లౌకికవాదులు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ నాయకులు మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. సీపీఎం నాయకులు జోగి శివకుమార్, సీపీఐ నాయకులు శశి కుమార్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద పాలకులు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఉంటూ ప్రపంచంలోనే గోప్ప రాజ్యాంగమైన భారతదేశ రాజ్యాంగానికి బదులుగా మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశ ప్రజల భవిష్యత్తును విచ్ఛిన్నం చేసే ప్రమాదకర విధానాలను అవలంభించకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 30వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు జీ. శశి కుమార్, జోగి శివ కుమార్, షేక్ కాలేషా, పామంజి మణి, గుండాల రమేష్, టీ. వెంకట్రామిరెడ్డి, ఎస్. ముత్యాలయ్య, సురేష్, అడపాల ప్రసాద్, షేక్ జమాలుల్లా, యశ్వంత్, బుడతాటి చంద్రయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో ఉప్పల్ నియోజకవర్గం ముందంజలో ఉంది- మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి





**నాచారం, డిసెంబర్ 27 ( వాస్తవ తెలంగాణ :** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా. మల్లారెడ్డి పాల్గొన్నారు. నాచారం డివిజన్ పరిధిలో సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ లకు సంభందించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు మరియు బూత్ కమిటీ పత్రాలను జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి గారికి అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అర్బన్ జిల్లా పరిధిలో అన్ని నియోజకవర్గాలలో ఉప్పల్ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలతో ముందంజలో ఉంది. బూత్ కమిటీ ల నియామకం జరుగుతుంది. అనంతరం డివిజన్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుల నియామకం జరుగుతాయని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణా గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్,రాష్ట్ర గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, బండారు వెంకట్రావు,సోమశేఖర్ గౌడ్,మల్కా ప్రకాష్, నవీన్ కుమార్, చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి,రాజి రెడ్డి,రఘుపతి గౌడ్, రజనీకాంత్ రెడ్డి, అంబటి వెంకటా చలం, రావు,శ్రీధర్

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం

## - ఎస్. ఐ. చిరంజీవి ఆధ్వర్యంలో





**ఉప్పల్, డిసెంబర్ 27( వాస్తవ తెలంగాణ సుదినం ):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ చీరంజీవి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుంచి మండే మార్కెట్, న్యూ భరత్ నగర్, ఉప్పల్ కామన్ నుంచి మళ్ళీ పోలీస్ స్టేషన్ వరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి,పలు షాప్ లకు సూచనలు చేశారు. వైన్ షాపులు, బార్ల ముందు అక్రమ ఫార్కింగ్ చేయరాదని పేర్కొన్నారు. ప్రతి షాప్ కి సీసీ కెమెరాలు ఉండాలన్నారు. అర్ధరాత్రి వరకు వాణిజ్య సముదాయాలు నిర్వహించకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని ఎస్సై చిరంజీవి విజ్ఞప్తి చేశారు

